ప్రజాశక్తి
బుధవారం 4 డిసెంబర్ 2024 8 పేజీలు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





రైతులను ముంచిన ఫెంగల్..!

- 6105 ఎకరాల్లో పంట నష్టం
- 4387 ఎకరాల్లో నారుమళ్లు మునక
- వీడని భయం..కొనసాగుతోన్న వర్షాలు

ఫెంగల్ తుపాన్ జిల్లా రైతులను ముంచింది. ఓ మోస్తరు నుంచి భారీగా కురిసిన వర్షాలతో జిల్లాలోని అనేక ప్రాంతాల్లో పంట నీట మునిగింది. వర్షపు నీటితో పొలాలు మునిగాయి. తుపాన్ తీరం దాటినా అక్కడక్కడా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. మంగళవారం జిల్లాలోని అనేక ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. కలెక్టర్ ఆదేశాలతో వ్యవసాయ అధికారులు పంటనష్టం అంచనా వేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి తెలిపారు. 6105 ఎకరాలు నీట మునిగింది. 4387 ఎకరాలు నారుమళ్లు నీళ్లలోనే ఉన్నాయి. కొన్ని చోట్ల వరి దెబ్బతింది. వర్షాలు ఆగితే సరి.. లేదంటే నారు మళ్లు కుళ్లి పోయే అవకాశం ఉంది. ఈ వర్షాలు ఎన్ని రోజులు ఉంటాయోననే భయం రైతులకు వెంటాడుతోంది.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రైతులు నిన్నటి వరకు వర్షాల కోసం ఎదురుచూశారు.. ఇప్పుడు వరుస తుపాన్లు తాకిడికి ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. రెండు రోజుల క్రితం వచ్చిన ఫెంగల్ తుపాన్ కారణంగా జిల్లాలో అక్కడక్కడా వర్షాలు కురిశాయి. జిల్లాలో సాధారణ వర్షపాతం 1080 మి.మి. ఇప్పటి వరకు 876 మి.మి వర్షం పడాల్సి ఉండగా, ఇప్పటి వరకు 975 మిమి కురిసింది. జిల్లా వ్యాపితంగా 23 మండలాల్లో సాధారణ వర్షం పడగా, 14 మండలాల్లో ఎక్కువ కురిసింది. ఒక్క దుత్తలూరు మండలంలో మాత్రం -19 మి.మి తక్కువ వర్షపాతం నమోదైంది. సోమశిలలో సుమారు 70 టిఎంసిలను నీటి మట్టం చేసింది. దీంతో సోమవారం రాత్రి నుంచి 4 వేల క్యూసెక్కుల నీటిని కిందకు విడుదల



వరికుంటపాడులో దెబ్బతిన్న వరి పంట

చేశారు. ప్రధానంగా భారీ వర్షాలు కారణంగా జిల్లాలోని అనేక మండలాల్లో వర్షపు నీరు భారీగా చేరింది. దీంతో పంట పొలాల్లో నీరు చేరింది. రైతులు ఇటీవల కాలువకు నీరు విడుదల చేయడంతో నారు మళ్లు వేశారు. పెద్ద ఎత్తున నారుమళ్లు వేశారు. రైతులు విత్తనాలు, ఎరువులు, నారుమళ్లు కోసం భారీగా ఖర్చు చేశారు. ఇప్పుడు వర్షపు నీరు పొలాల్లో చేరింది. వర్షాలు కురిస్తే నారుమళ్లు, వరి, ఇతర పంటలు దెబ్బతినే అవకాశం ఉంది.

6105 ఎకరాలు నీటి మునక...!

ఫెంగల్ తుపాన్ కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం జిల్లా ▶ 2లో

ఎసిబి వలలో తహశీల్దార్

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ఎంతో కాలంగా అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ ప్రజలను, రైతులను తీవ్ర వేధింపులకు గురిచేస్తూ వచ్చిన ఓ అనకొండ అవినీతి నిరోధక శాఖ విసిరిన వలకు ఎట్టకేలకు చిక్కింది. ఈ అవినీతి తిమింగలం గురించి వివరాల్లోకి వెళితే.. నెల్లూరు జిల్లా, సర్వేపల్లి నియోజకవర్గం ముత్తుకూరు మండల తహశీల్దార్ బాలకృష్ణారెడ్డి పంటపాలెం గ్రామానికి చెందిన రైతు వడ్లమూడి వెంకటరమణయ్య నాయుడు నుంచి రూ.25 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ డిఎస్పీ శిరీష వలపన్ని మంగళవారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రైతు వెంకటరమణయ్య నాయుడు తన పొలాన్ని వన్-బీ అడంగల్ లో ఎక్కించేందుకు



ఎసిబికి చిక్కిన తహశీల్దార్ బాల కృష్ణారెడ్డి

దరఖాస్తు చేసుకున్నారు. అందుకుగాను తహశీల్దార్ బాలకృష్ణారెడ్డి రైతు వెంకట రమణయ్య నాయుడును రూ.50 వేలు లంచం డిమాండ్ చేశారు. పొలానికి సంబంధించిన అన్ని రికార్డులు సక్రమంగా ఉన్నప్పటికీ వన్-బీ అడంగల్ లో ఎక్కించేందుకు లంచం డిమాండ్ చేయడంపై రైతు వెంకట రమణయ్య నాయుడు విస్తుపోయారు. తహశీల్దార్ అవినీతి వ్యవహారాన్ని రైతు వెంకట రమణ య్య నాయుడు ఏసీబీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దాంతో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బాలకృష్ణారెడ్డి రైతు వెంకటరమణయ్య నాయుడు నుంచి లంచం తీసుకుంటుండగా మాటువేసి ఉన్న ▶ 2లో

వికలాంగుల సంక్షేమానికి కృషి ▶ 2లో

కష్టంగా కాదు.. ఇష్టంగా చదవాలి.. ▶ 2లో

ఉత్తీర్ణత శాతం పెంచాలి :కలెక్టర్

ప్రజాశక్తి -నెల్లూరు :జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు అధ్యాపకులు కషి చేయాలని కలెక్టర్ ఆనంద్ అన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ వారి చాంబర్లో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల త్రైమాసిక పరీక్షల ఫలితాలపై ప్రిన్సిపాళ్లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల నిర్వహించిన త్రైమాసిక పరీక్షల ఫలితాలలో కొన్ని ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల ఉత్తీర్ణతశాతం బాగా తగ్గిందని, రానున్న అన్ని పరీక్షల్లో కూడా ఈ శాతాన్ని పెంచేందుకు అధ్యాపకులు చర్యలు చేపట్టాలన్నారు. ఆర్ ఐ ఒ శ్రీనివాసులు, డివిఈఓ మధుబాబు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్

కిశోర బాలికల వికాసానికి కృషి

ప్రజాశక్తి-నెల్లూరు :సమాజ శ్రేయస్సుకు కిశోరి బాలికల వికాసం అత్యంత ఆవశ్యమని జిల్లా రెవెన్యూ అధికారి ఉదయ భాస్కరరావు అన్నారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో కిశోరి బాలికల వికాసం జిల్లాస్థాయి శిక్షకుల శిక్షణా కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.కిశోర బాలికలకు పౌష్టికాహారం అందించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని తల్లిదండ్రులకు సూచించారు. డిఎం అండ్ హెచ్ ఓ పెంచలయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ రావు, మెప్మా పిడి రాధా, సోషల్ వెల్ఫేర్ డిడి శ్రీనివాసులు ఉన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజలందరి ఆశీస్సులతో రూరల్ నియోజకవర్గాన్ని అభివద్ధి పథంలో రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దేందుకు శాసనసభ్యుడిగా కషి చేస్తానని కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి హామీ ఇచ్చారు. మంగళవారం రూరల్ నియోజకవర్గ పరిధిలోని 30వ డివిజన్, ఏ.వి.కే. ఎస్టేట్ లో 32 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు, పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. విజయ్ రెడ్డి, తురక కష్ణ, తురక ఆనందరావు, ఖాజా, శేషయ్య, రాముడు, లక్ష్మణుడు, అయ్యప్ప, శేషారెడ్డి, అజయ్, సురేష్ ఉన్నారు.

రైతులను ముంచిన ఫెంగల్..!

మొదటి పేజీ తరువాయి :

జిల్లా వ్యాపితంగా మండల వ్యవసాయ అధికారులు పొలాల్లో సర్వే నిర్వహించారు. జిల్లాలోని 21 మండలాలు, 151 గ్రామాల్లో , 2420 మంది రైతులు దెబ్బతిన్నారు. నారుమళ్లు 660 ఎకరాల్లో నీటిమునిగాయి. ఇంకా నీటిలోనే ఉన్నాయి. వర్షపు నీరు వెళ్లకపోతే కుళ్లిపోయే అవకాశం ఉంది. వరి పంట 3727 ఎకరాల్లో దెబ్బతింది. నీటి మునిగి భారీగా నష్టపోయారు. 1425 ఎకరాల్లో పెసర, తోపాటు వేరుశనగ, కంది, ఇతర పంటలు దెబ్బతిన్నాయి. ఈ అంచనాలను జిల్లా వ్యవసాయ అదికారి సత్యవాణికి అక్కడ నుంచి కలెక్టర్‌కు చేరాయి. రైతులకు ఫెంగల్ తుపాన్ తీవ్ర ప్రభావం చూపింది.

ఎసిబి వలలో తహశీల్దార్

మొదటి పేజీ తరువాయి

ఎసిబి డిఎస్‌పి శిరీష రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ మేరకు తహశీల్దార్ బాలకృష్ణారెడ్డిపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి, రిమాండ్ కోసం కోర్టులో హాజరు పరిచారు.

పంట నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి - లింగసముద్రం :పెంట్రాల సచివాలయం పరిధిలో ఈ-క్రాప్ నమోదు వేగవంతంగా జరుగుతోంది. పెంట్రాల, చీమలపెంట, రాళ్లపాడు గ్రామాల్లో వివరాలు తెలుసుకొని నమోదు చేస్తున్నారు.పెంట్రాల సచివాలయం వ్యవసాయ శాఖ సహాయకురాలు రేణుక రాళ్లపాడు ప్రాజెక్టు ఎడమ కాలువ పరిధిలో వరి సాగు చేస్తున్న రైతులను వివరాలను అడిగి పంట నమోదు చేశారు.

డివిజన్లలో మేయర్ పర్యటన

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలోని 46,47 డివిజన్ ప్రాంతాల్లో 46వ డివిజన్ కార్పోరేటర్ వేలూరు మహేష్‌తో కలిసి మేయర్ స్రవంతి జయవర్ధన్ పర్యటించారు. మంగళవారం చిన్నబజార్, పండ్ల మార్కెట్ తదితర ప్రాంతాల్లో పర్యటించి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రెవెన్యూ ఇంజనీరింగ్, శానిటేషన్ సిబ్బంది ఉన్నారు.

క్రీడాకారులకు అభినందనలు

ప్రజాశక్తి-నెల్లూరు +నవంబర్ 19 నుంచి 21 వరకు శ్రీనగర్ లోని ఇండోర్ స్పోర్ట్స్ స్టేడియంలో నిర్వహించిన సెకండ్ ఆల్ ఇండియా పెన్ కాక్ సిలాట్ చాంపియన్ షిప్-2024 క్రీడా పోటీల్లో జిల్లా పోలీసు క్రీడాకారులు పాల్గొని విజయాన్ని సాధించి జిల్లా ప్రతిష్టను జాతీయ స్థాయిలో పెంపొందించారు. మంగళవారం నగరంలోని ఎస్‌పి కార్యాలయంలో విజేతలను ఎస్‌పి జి.కృష్ణకాంత్ అభినందించారు.

నిలిచిన వర్షపు నీరు

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలో విడతల వారీగా కురుస్తున్న వర్షం కారణంగా ఆత్మకూరు బస్టాండ్ సమీపంలోని రైల్వే అండర్ బ్రిడ్జి నీటితో నిండిపోయింది. అండర్ పాస్ లో నీరు భారీగా నిలిచిపోవడంతో ఆ మార్గంలో ప్రయాణించే ఆటోలు, టౌన్‌బస్సులు ఆ నీటిలో నిలిచిపోయాయి. ద్విచక్రవాహన దారులు, పాదాచారులు ఇబ్బందులు పడ్డారు.

పశువుల తరలింపు

ప్రజాశక్తి-నెల్లూరు :రహదారులపై వాహనదారులకు అడ్డంకిగా మారిన పశువులను కార్పొరేషన్ అధికారులు గోశాలకు తరలించాచరు.నగరపాలక సంస్థ వెటర్నరీ వైద్య అధికారి డాక్టర్ మదన్ మోహన్ ఆధ్వర్యంలో మంగళవారం వీటిని తరలించారు. పశువులు రహదారులపై ఉంటే వాటి యజమానులపై చట్టం మేరకు చర్యలు ఉంటాయన్నారు.

కలెక్టర్‌ను కలిసిన 'నుడా' ఛైర్మన్

ప్రజాశక్తి-నెల్లూరు :నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి కలెక్టర్ ఆనంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం కలెక్టరేట్ కు వెళ్ళిన నుడా ఛైర్మన్ కలెక్టర్‌కు శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. నుడా ఆధ్వర్యంలో చేపట్టబోయే అభివద్ధి కార్యక్రమాలను ఆయనకు వివరించారు.

లోతట్టు ప్రాంతాలు జలమయం..

ప్రజాశక్తి-కందుకూరు :పట్టణంలో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. సింహాద్రి నగర్, కేసరగుంట కాలనీ ,జనార్ధన కాలనీ, సుందరయ్య నగర్ తో పాటు ఆర్‌టిసి డిపో నీటితో నిండిపోయవాయి.

వాటర్ బాటిల్స్ పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు వాసవి క్లబ్ లెజెండ్స్ ఆధ్వర్యంలో మంగళవారం వికలాంగుల దినోత్సవం సందర్భంగా వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ రవ్వా శ్రీనివాసులు సాహకారంతోకోవూరు రోడ్డు లోని స్వర్ణ స్వయంక్రిషి మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో ఉన్నవారికి వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. వాసవి క్లబ్ లెజెండ్స్ ట్రెజరర్ చీదెళ్ళ క్రిష్ణ, పాల్గొన్నారు.

వికలాంగుల సంక్షేమానికి కృషి

జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

ప్రజాశక్తి-నెల్లూరు :వికలాంగుల అభ్యున్నతికి కృషి చేయాల్సిన అవసరముందని జెడ్‌పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ తెలిపారు.మంగళవారం నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరం లో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆనం అరుణమ్మ, ఎంఎల్‌ఎ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.వాణిలు హాజరై మాట్లాడారు. విభిన్న ప్రతిభావంతులు వయోవద్ధుల సంక్షేమ శాఖ ఇంచార్జి సహాయ సంచాలకులు వినీల్ కుమార్, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - లింగసముద్రం :ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని లింగసముద్రంలోని భవిత కేంద్రంలో ఐఆర్టీలు సుప్రియ, శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా లింగసముద్రం ఎంఇఒ- 2 ఎం వి శివకుమార్ పాల్గొన్నారు. వికలాంగ విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. లింగసముద్రం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎమ్.సుధాకర్ రావు ఉన్నారు.



కందుకూరులో..

ప్రజాశక్తి-కందుకూరు :వికలాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలని కందుకూరు ఉప విద్యాశాఖాధికారి ఎం. వెంకట జానకీ రామ్ సూచించారు. మంగళవారం స్థానిక భవిత కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఎంఇఓ కె. సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటి ఈవో జానకీ రామ్ మాట్లాడారు.వికలాంగులు వికలాంగత్వాన్ని జయించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. మండల విద్యాశాఖాధికారి బి. అజయ్ బాబు పాల్గొని మాట్లాడారు. మండల లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు పి. సంపత్ కుమార్, ఎం మనోహర్, శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు ఎం. నరసింహమూర్తి, కె. శ్రీదేవి ఉన్నారు.

కష్టంగా కాదు.. ఇష్టంగా చదవాలి..

యండమూరి వీరేంద్రనాథ్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : విద్యార్థులు చదువు పట్ల ఆసక్తి చూపాలని కష్టంగా కాకుండా ఇష్టంగా చదవాలని ప్రముఖ నవలా రచయిత యండమూరి వీరేంద్రనాథ్ అన్నారు. వినోద్ ఫౌండేషన్ 9 వసంతాలు పూర్తయిన సందర్భంగా నగరంలోని టౌన్‌హాల్లో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ చదువుతోపాటు శారీరక మానసిక ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. బతికున్న తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో వదిలేసే రోజుల్లో చనిపోయిన తన తమ్ముడు పేరుపై వినోద్ ఫౌండేషన్ స్థాపించి సేవా కార్యక్రమాలు చేస్తున్న మన పాటి చక్రవర్తిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నానన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానం చెప్పిన వారికి బహుమతులు అందజేశారు. విక్రమ సింహపురి యూనివర్సిటీ విసి విజయభాస్కరరావు మాట్లాడారు. ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నతంగా చదువుకోవాలన్నారు. చదువు పట్ల ఆసక్తి కనపర్చాలని, జీవితంలో అత్యున్నత స్థాయికి రావాలంటే విద్య ఒక్కటే మార్గమన్నారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్, మనపాటి చక్రవర్తి, శైలేంద్ర బాబు, డాక్టర్ సుదీర్, శేఖర్‌బబు తదితరులు పాల్గొన్నారు.



వీరేంద్రనాథ్‌ను సత్కరిస్తున్నదృశ్యం

తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో

పెట్రోల్ బంకు పెడితే సహించం..

ప్రజాశక్తి-కందుకూరు : స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో పెట్రోల్ బంకు పెడితే సహించేది లేదని కందుకూరు అభివద్ధి మండలి సభ్యులు హెచ్చరించారు. మంగళవారం స్థానిక ఆదిత్య హోటల్లో జరిగిన విలేకర్ల సమావేశంలో కందుకూరు అభివద్ధి మండలి అధ్యక్షులు డాక్టర్ దివి శివరాం మాట్లాడారు. రెవెన్యూ శాఖ పెట్రోలు బంకు తాసీల్దార్ కార్యాలయ ఆవరణలో పెట్టి వ్యాపారం చేయాలని చూడడం మంచి పద్ధతి కాదన్నారు. కందుకూరు అభివృద్ధి మండలి సభ్యులు పాలేటి కోటేశ్వరరావు,ముప్పవరపు కిశోర్, రేణుమాల అయ్యన్న, నేతి ఉమామహేశ్వరరావు, తోకల వెంకటేశ్వర్లు, బి సురేష్, బి వెంకటేశ్వర్లు,పులిచర్ల వెంకట సుబ్బారెడ్డి,చింతరబోయిన నరేష్ ఉన్నారు.



మాట్లాడుతున్న దివి శివరాం

పశుగణన వేగవంతం చేయాలి

లింగసముద్రం :మండలంలోని వి.ఆర్‌కోట, అన్నెబోయినపల్లి, చిన్నపవని గ్రామాల్లో జరుగుతున్న 21వ జాతీయ పశుగణనను కందుకూరు పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ శ్రీధర్ రావు మంగళవారం పరిశీలించారు. విఆర్ కోట పశు వైద్యధికారి డాక్టర్ వై. శ్రీకాంత్,పశుగణ సహాయకులు సిహెచ్.మహేంద్ర,పశు సంవర్ధక సహాయకులు జె.ప్రవీణ్ పాల్గొన్నారు.



సిఎం సహాయ నిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :నిరుపేదలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పుడూ అండగా ఉంటారని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పలువురు లబ్ధిదారులకు మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంగళవారం ఆయన తన నివాసంలో అందించారు. నెల్లూరు నగరానికి చెందిన చెంబేటి అనిల్ బాబుకు రూ 1 లక్ష 43 వేలు, చంద్రశేఖర్‌కి సంబంధించి రూ 98 వేల రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందించారు.

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో మంగళవారం వలేటివారిపాలెం మండలం కొండసముద్రం గ్రామానికి చెందిన మన్నం పుల్లయ్య కు సిఎం సహాయ నిధి ద్వారా రూ. 3,50000 ఎల్ఒసిను కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు లబ్దిదారునికి అందజేశారు. లబ్ధిదారుడు మన్నం పుల్లయ్య సిఎం, ఎంఎల్‌శ్రీ ఇంటూరి నాగేశ్వరరావుకి ధన్యవాదాలు తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎంపి వేమిరెడ్డి



కందుకూరులో..

పలుచోట్ల పొలం పిలుస్తోంది..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

రైతులకు వరి సాగులో అవగాహన కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం పొలం పిలుస్తోంది. కార్యక్రమాలను అమలు చేస్తోందని వ్యవసాయ అధికారి వివి శిరీష రాణి పేర్కొన్నారు.మంగళవారం మండలంలోని ఇస్కపాలెం, చిన్నచెరు కూరు గ్రామాలలో పొలం పిలు స్తోం ది కార్యక్రమాలు జరిగాయి. ఈ సం దర్భంగా శిరీష రాణి వరి నారు మ డులలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురిం చి రైతులకు వివరించారు. గ్రామ వ్యవసాయ సహా యకులు ఎస్. డి. షర్మిల, పి. శివ కు మార్ ఉన్నారు.



తోటపల్లి గూడూరులో..

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :గుడ్లూరు మండలంలోని చేవూరు, రావూరు రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి.రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.రైతులకు పలు సూచనలు చేశారు.గ్రామ వ్యవసాయ సహాయకులు పి . రఘు , పి . శైలజ ఉన్నారు.



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి -నెల్లూరు డెస్క్: నెల్లూరులో 160 మంది బాలికలకు దోమల నివారణకు వలలు, దుప్పట్లను సత్యాస్ బ్లూ థింకింగ్ ఈక్విటబుల్ సొసైటీ ట్రస్ట్ (సత్యాస్ బెస్ట్)ఆధ్వర్యంలో అందజేశారు. సెంటర్ బాబు జగ్జీవన్ రామ్ బవన్ ఈ కార్యక్రమం జరిగింది. ట్రస్ట్ చైర్ పర్సన్ యచమనేని బంద, సభ్యులు పాకాల శ్రీవల్లి, పాకాల శ్రీకాంత్, చేదేమాల ఉమరాని, చేదేమాల విజయకుమార్ ఈ పంపిణీ చేశారు.డిప్యూటీ డైరెక్టర్ (సోషల్ వెల్ఫేర్) శ్రీ బి. శ్రీనివాసులు, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి శ్రీ కె. హజారత్తైహ్, హాస్టల్ వార్డెన్ వి శ్రీసౌజన్య పాల్గొన్నారు. ట్రస్ట్ సేవలను వారు వివరించారు.

మెట్రో నగరంలో అధ్యయనం

ప్రజాశక్తి -నెల్లూరు :నగరపాలక సంస్థ పరిధిలో వివిధ అభివద్ధి పనులను చేపట్టేందుకు మెట్రో నగరాల అధ్యయనంలో భాగంగా కమిషనర్ సూర్యతేజ హైదరా బాదులోని వివిధ విభాగాల ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు.అందులో భాగంగా మంగళవారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌ను కమిషనర్ కలుసుకున్నారు. రోడ్ల నిర్వహణ, పార్కుల నిర్వహణపై చర్చించారు.

గృహాలు మంజూరు చేయండి

ప్రజాశక్తి -నెల్లూరు :నగర పాలక సంస్థ పరిధిలోని టిడ్కో గహాలను లబ్ధిదారులకు మంజూరు చేసేందుకు అర్హతలను పునఃపరిశీలించాలని అదనపు కమిషనర్ నందన్ అధి కారులను ఆదేశించారు. మెప్మా విభాగం అధికారులు, హౌసింగ్ కార్పొరేషన్ అధికారులు, నగరపాలక సంస్థ హౌసింగ్ విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ప్రొఫెసర్‌పై దాడికి ఖండన

ప్రజాశక్తి-కందుకూరు

తిరుపతి వెంకటేశ్వర యూనివర్సిటీలోని ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న ప్రొఫెసర్ చంగయ్య పై బజరంగ్ దళ్ గుండాలు దాడి చేయడాన్ని పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు ఎల్ రాజశేఖర్ ,ఐఎఫ్‌టియూ రాష్ట్ర కార్యదర్శి పేర్కొన్నారు. ప్రొఫెసర్ చంగయ్య పై దాడి చేసిన బజరంగ్ దళ్ గుండాలను తక్షణమే అరెస్టు చేయాలని ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.

అర్జీలు అందజేత

ప్రజాశక్తి-కందుకూరు : ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు కార్యాలయం మంగళవారం అర్జీదారులతో కిటకిటలాడింది. అర్జీదారులతో ఆయన ఆత్మీయంగా మాట్లాడారు. వారి సమస్యలపై విన్నవించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు వాటిని పంపించడానికి కషి చేస్తానని అర్జీదారులకు చెప్పారు.

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు టి. ఆర్. ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉపాధి అవకాశాలు – నైపుణ్య శిక్షణ అనే అంశాలను అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్. వణుకూరి శ్రీనివాసరావు ఉపాధి అవకాశాలు, నైపుణ్య శిక్షణ అంశాలకు సంబంధించిన అనేక విషయాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు.

ప్రత్యేక చొరవ చూపాలి..

ప్రజాశక్తి-కోవూరు

తహశీల్దార్ కార్యాలయానికి ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలకు సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులు నిశితంగా పరిశీలించి సకాలంలో వాటిని పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారించాలని కోవూరు తహశీల్దార్ నిర్మలానందబాబా అన్నారు. కోవూరులోని తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆయన మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన గ్రామ రెవెన్యూ అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. సమీక్షలో డిప్యూటీ తహశీల్దార్ ఎస్‌కె నాజర్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ రవి, ఆర్ఎ రాకేష్, సీనియర్ అసిస్టెంట్ కిరణ్, సుధా, మండలంలోని విఆర్ఒలు ఉన్నారు.

గంధ మహోత్సవం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల పరిధిలోని అనుమసముద్రం పేట పంచాయతీ మజారా గ్రామమైన గండువారిపల్లిలోని సయ్యద్ ఖాదర్‌వలీ బాబా 37వ గంధ మహోత్సవంలో భాగంగా, నెలపొడుపు సందర్భంగా జండా ఉత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి హైదరాబాదు, కాకినాడ, విజయనగరం, విశాఖపట్నం, జంగాలగూడెం కసుమూరు తదితర ప్రాంతాల నుంచి వందలాది భక్తుల విచ్చేస్తారని తెలియజేశారు.

పలుచోట్ల వికలాంగుల దినోత్సవ వేడుకలు


ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి

హెచ్‌డబ్ల్యు ఎంపిపి పాఠశాలలోని భవిత సెంటర్లో ప్రపంచ వికలాంగుల దినోత్సవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం చేపట్టిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రభుత్వ హై స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల బాలకేశవలు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆటల పోటీలలో డ్రాయింగ్‌లో గెలుపొందిన విద్యార్థులకు బాలకేశవులు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ షబ్బీర్, స్పెషల్ ఎడ్యుకేటరు ఎన్ రమణ రామకృష్ణ, నరసింహ, ఐఆర్‌పిలు శివ, నందిని, సుభాష్, చంద్రబోస్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : వికలాంగులకు అండగా నిలిచి, వారిలోని సామర్థ్యాలను వెలికి తీయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎంపిడిఒ ఎం.శ్రీహరి అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం స్థానిక భవిత కేంద్రంలో మంగళవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంఇఒ ఎం.దిలీప్ కుమార్, పెన్నా డెల్టా కమిటీ మాజీ చైర్మన్ ఎర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, వవ్వేరు బ్యాంకు మాజీ చైర్మన్ సూరా శ్రీనివాసులు రెడ్డి, మండల అధ్యక్షులు మన్నేపల్లి శ్రీనివాసులు, జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్ కుమార్, ఉపాధ్యాయులు శేషమ్మ, శ్రీనివాసులు రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు తిరివీది సుబ్రహ్మణ్యం, కార్యదర్శి మస్తాన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా మంగళవారం కావలి మున్సిపాలిటీ కావలి మదర్ థెరిస్సా విభిన్న ప్రతిభావంతుల సమాఖ్య (మెప్మా), కావలి పురపాలక సంఘం కమీషనర్ శ్రావణ్ కుమార్, సిటి మిషన్ మేనేజర్ జె.భారతి ఆధ్వర్యంలో వివిధ రకాల వికలాంగులకు ఆటల పోటీలు, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన వారికి, పాల్గొన్న వారికి కమిషనర్ శ్రావణ్ కుమార్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సిటి మిషన్ మేనేజర్ జె.భారతి, కమ్యూనిటీ ఆర్గనైజర్లు కిరణ్ కుమార్, సైలమ్మ, రీనా ఎలిజబెత్, లక్ష్మి ప్రసున్న, సునీత, కంప్యూటర్ ఆపరేటర్స్ భైరాగి రెడ్డి, ఖాజారంతుల్లా పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలోని సహిత విద్యాలయంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బోగోలు మండల విద్యాశాఖ అధికారి నరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాల హెచ్ఎం నిత్య పూజయ్య, ఐ.ఆర్.టి.లు కాత్యాయిని, కల్యాణి, ఐ.ఇ.డి.ఎస్. వెంకటరమణయ్య, తదితరులు పాల్గొన్నారు.


ఎఎస్‌పేటలో..

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల పరిధిలోని ఎంపిపి పాఠశాలలోని దివ్యాంగుల పిల్లల కోసం ప్రత్యేకంగా భవితా కేంద్రం ఏర్పాటు చేశారు. కేంద్రంలో వికలాంగుల దినోత్సవాన్ని ఎంఇఒ-2 సాయిప్రసాద్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహించారు. కార్యక్రమంలో గుంపర్లపాడు వాసులు ఎం.భాను ప్రకాష్ తల్లిదండ్రులు అందరికీ హాట్ బాక్సులు, భోజన ఏర్పాట్లు చేశారు. ఎమ్‌డి అబ్దుల్ రహమాన్ పిల్లలకు ప్లేట్లు పెన్సిల్ బాక్సులు నోటు పుస్తకాలు అందించారు. వికలాంగుల దినోత్సవంలో హెచ్ఎం సుల్తానా, సబితా రాణి, కంప్యూటర్ ఆపరేటర్ పెంచల లక్ష్మి, ఫిజియోథెరపిస్ట్ ఎమ్‌డి రఫీ, పి.మోహన్, శేషమ్మ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


యూనియన్ నాయకులతో మాట్లాడుతున్న అధికారి

4న రైల్వేలో ఎన్నికలు

ప్రజాశక్తి-బిట్రగుంట

దక్షిణ మధ్య రైల్వేలో ట్రేడ్ యూనియన్ల, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్, సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘం ఎన్నికలు 4వ తేదీ నుండి 6 వరకు జరుగుతాయని బిట్రగుంట రైల్వే ప్రొటెక్షన్‌ఫోర్స్ సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎం.మహేంద్ర బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రైల్వే ఎన్నికలు జరుగుతాయని, విజయవాడ డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వే స్టేషన్‌ను బూత్ నెంబర్ 15గా కేటాయించారని, ఓటింగ్‌కు స్థలం సిసిసి ఆఫీస్‌లో ఎన్నికలు నిర్వహిస్తారని, బిట్రగుంట రైల్వే రన్నింగ్ స్టాఫ్ ఎఎల్‌పి, టి.ఎం.ఆర్. రైల్వే ఉద్యోగులు మొత్తం 850 మంది రైల్వే ఉద్యోగులు తమ ఓట వినియోగించు కుంటారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యూనియన్ నాయకులు చూడాలని నాయకులతో మాట్లాడమని తెలిపారు. కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ నాయకులు శేఖర్ యాదవ్, మధు, సౌత్‌సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంగ్ నాయకులు రాజశేఖర్, పిల్లి జీవన్ కుమార్, తిరుపతి, యూనియన్ నాయకులు, రైల్వే కార్మికులు తదితరులున్నారు.

సకాలంలో రుణాలు చెల్లించాలి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల పరిధిలోని కెనరా బ్యాంక్‌లోని కస్టమర్లు సకాలంలో రుణాలు చెల్లించి, రుణాలు పొందాలని బ్యాంకు మేనేజర్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ రైతులు తీసుకున్న పంట రుణాలు సత్వరమే చెల్లించాలని, పొదుపు మహిళలు నెలనెల తీసుకున్న రుణాలు చెల్లించాలని, బంగారు రుణాలు గ్రామానికి రూ.5400 వంతున అధిక మొత్తంలో అతి తక్కువ వ్యవధిలో అందిస్తున్నామని తెలియజేశారు.

వంతెనకు మరమ్మతులు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలో సోమవారం రాత్రి నుంచి భారీ వర్షం పడుతుంది. మంగళవారం కూడా ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. దాంతో మహ్మదాపురం, నాయుడుపల్లి గ్రామాల మధ్య నక్కలగండి వాగు వద్ద ఉన్న వంతెన నీటి ప్రవాహం ఎక్కువైంది. దాంతో వంతెనకు ఇరువైపుల మట్టి కొట్టుకుపోవడంతో నాయుడు పల్లికి చెందిన ప్రజల రాకపోకలు స్తంభించాయి. విషయం తెలుసుకున్న విఆర్ఒ కొండా శ్రీను, పంచాయతీ కార్యదర్శి మాల్యాద్రి రెడ్డి స్థానిక నాయకులతో మాట్లాడి సంఘటన స్థలాలకి వెళ్లి పరిశీలించారు. మాజీ సర్పంచులు గంగవరపు పుల్లయ్య, చంద్ర ప్రభాకర్ నాయుడు, గ్రామ పార్టీ అధ్యక్షులు గంగవరపు శివరామయ్య సౌజన్యంతో జెసిబిని పిలిపించి వంతెనకు ఇరువైపులా మట్టితో మరమ్మతులు చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూశారు. దాంతో ఆయా గ్రామా ప్రజలు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు గోసు నాగేంద్ర, ప్రసాదు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఉప్పువాగు, పిల్లాపేరు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. చెరువుల్లో కూడా వర్షపు నీరు చేరి జలకలం సంతరించు కున్నాయి. సాగులో ఉన్న పచ్చనగ, వరి, మినుము పంటలు వరుసపు నీటితో మునిగిపోవడంతో తీవ్రనష్టం వాటిల్లింది.


మట్టి పూడిస్తున్న దృశ్యం

5న ప్రత్యేక విద్యుత్ అదాలత్

ప్రజాశక్తి-కోవూరు : ఎపి దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్ డివిజన్ కోవూరు ఆధ్వర్యంలో 5వ తేదీన ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రమేష్ చౌదరి తెలిపారు. కోవూరులోని ట్రాన్స్‌కో కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ విద్యుత్ అదాలత్ కార్యక్రమాన్ని బుచ్చిరెడ్డిపాలెం మండలం 33/11 కేవీ సబ్ స్టేషన్ ఆవరణంలో ఉదయం 11.30 గంటల నుంచి మధ్యా హ్నం1.30 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రత్యేక విద్యుత్ ఆదాలత్‌లో రిటైర్డ్ జడ్జి చైర్పర్సన్ వి.శ్రీనివాస ఆంజనేయ మూర్తి, ఆర్థికన్యులు కె.రామ్మోహన్ రావు, సాంకేతిక సభ్యులు ఎస్ఎల్ అంజనీకుమార్లు హాజరవు తారన్నారు. కార్యక్రమాన్ని ట్రాన్స్‌కో సబ్ డివిజన్ పరిధిలోని వినియోగదారులు పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు.

సురేంద్రకు ఎంఎల్ఎ కాకర్ల నివాళి

ప్రజాశక్తి-కలిగిరి : టిడిపి రాష్ట్ర రైతు సంఘ కార్యనిర్వహణ అధ్యక్షులు బొల్లినేని వెంకట రామారావు కుమారుడు నందమూరి బాలకృష్ణ అభిమాని సోషల్ మీడియా సైనికుడు టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు, బొల్లినేని సురేంద్ర మతి పార్టీకి తీరని లోటని ఎంఎల్ఎ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. వారి కుటుంబానికి అండగా ఉంటానన్నారు. ఆయనవెంట నియోజక వర్గంలోని 8 మండలాల టిడిపి జనసేన బిజెపి నాయకులున్నారు.

పలుచోట్ల 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-వరికుంటపాడు

ఫెంగల్ తుపాను వల్ల గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న పైర్లను పరిశీలించేందుకు వ్యవసాయ శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు తగు సూచనలు తెలియజేశారు. మండలంలోని జి.కొండారెడ్డిపల్లి, కొండ్రాజు పల్లి గ్రామాలలో కోత దశలో ఉన్న వరి పైరుతో పాటు విరువూరు గ్రామంలో గత వారంలో నాటిన శనగపంట దెబ్బతిన్నట్లు గుర్తించామని వ్యవసాయ అధికారి రవికుమార్ తెలిపారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని గంగిరెడ్డి పల్లెలో పొలం పిలుస్తుంది మంగళవారం మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వరి పొలాల్లో వివిధ యాజమాన్య పద్ధతిలను పాటించాలన్నారు. కార్యక్రమంలో రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : మండలంలోని గండవరం గౌతమ్ నగర్ పంచాయతీలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారిని సిహెచ్‌ఎస్ లక్ష్మి నిర్వహించారు. కార్యక్రమంలో గౌతమ్ నగర్ సర్పంచి సునీల్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ పి.వెంకటేశ్వర్లు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ కె శ్రావ్య, టి కవిత పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దుత్తలూరు : తుపాన్ ప్రభావంతో మండలంలోని పలు గ్రామాల్లో నీట మునగిన శనగ పంటలను మండల వ్యవసాయాధికారి ఎన్.వెంకటసుబ్బారెడ్డి మంగళవారం భారీ వర్షంలో పరిశీలించారు. మండలంలోని నందిపాడు, దుత్తలూరు గ్రామాల్లో ఇటీవల 5 రోజుల క్రితం రైతులు శనగ పంటను వేయగా ఆ పంట కాస్తా వర్షాలకు నీట మునిగిందన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని కామిరెడ్డిపాడు, ఆమనిచిరువెళ్ల గ్రామాలలో పొలం పిలుస్తోంది నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శ్రీధర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల వల్ల వరి పైరులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మండలంలోని నువ్వూరుపాడు గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి విచ్చేసిన సహాయ వ్యవసాయ సంచాలకులు వి.దేవసేనమ్మ మాట్లాడారు. కార్యక్రమంలో విఎఎ కె.శ్రీప్రవళిక, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం బిట్రగుంట గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఎడిఎ సిహెచ్ నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి విజయలక్ష్మి, తదితరులున్నారు.

ప్రజాశక్తి-దగదర్తి : మండల పరిధిలో దామవరం, వెలుపోడు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కావలి సహాయ వ్యవసాయ సంచాలకులు నాగరాజు వరి పంటను పరిశీలించారు. వ్యవసాయ అధికారి అబ్దుల్ రహీం, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఇఒ గోవిందయ్య

విశ్వోదయలో ఎంఇఒ తనిఖీ

ప్రజాశక్తి-కావలి

విశ్వదయ బాలికల ఉన్నత పాఠశాలను ఎంఇఒ-1 బి.గోవిందయ్య సందర్శించి బుధవారం జరగబోవు నాస్ పరీక్షను క్రమబద్ధంగా జరిపే విధంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మిగతా టీచింగ్ స్టాఫ్‌తో చర్చించి, వారికి తగిన సూచనలు ఇచ్చారు. అనంతరం పిల్లలతో కూడా సంభాషించి, ఆ పరీక్ష ప్రాధాన్యతను పిల్లలకు తెలియజేశారు. పరీక్ష నిమిత్తం సి.ఆర్.ఎం.టి.లను కూడా ఏర్పాటు చేస్తామని ఆ స్కూల్ వారికి తెలియజేశారు. డిఇఒ ఆదేశాలను వారికి తెలియజేస్తూ, 7వ తేదీన జరగబోవు మెగా పిటిఎమ్ గురించి పిల్లలకు చెప్పి, వారి తల్లిదండ్రులను తప్పక తీసుకురావాలని వారికి తెలియజేశారు. విచ్చేసిన తల్లిదండ్రులకు మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని స్కూలు యాజమాన్యానికి తగిన సూచనలు ఇచ్చారు.



రాజేంద్ర ప్రసాద్ జయంతి

ప్రజాశక్తి-కావలి

స్వాతంత్ర్య సమరయోధులు తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రజా ప్రతినిధులకు ఆదర్శ ప్రాయుడు అని లోక్ అదాలత్ మెంబర్ మాల కొండ రెడ్డి తెలిపినారు. మంగళవారం పట్టణంలోని నారాయణ ఉన్నత పాఠశాల అవరణంలో మాజీ రాష్ట్రపతి, భారత రాజ్యాంగ పరిషత్ చైర్మన్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ 140వ జయంతి వేడుకలను నిర్వించారు. నారాయణ పాఠశాల ఎ.జి.ఎం. భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యమంలో ప్రిన్సిపాల్ రాజేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



అప్రమత్తమైన అధికారులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

తుపాను ప్రభావంతో నియోజకవర్గంలోని పలు మండలాల్లో సోమవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూ ఉండడంతో డివిజన్ పరిధిలోని అందరూ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎక్కడిక్కడ ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని ఆర్‌డిఒ బి.పావని అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఆర్‌డిఒ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకల వద్ద ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తున్నారని, ఎక్కడైనా వాగులు పొంగేచోట రాకపోకలను కొనసాగించకుండా పొంగే నిలుపుదల చేయాలని సూచించామని తెలిపారు. సోమశిల జలాశయ అధికారులతో మాట్లాడామని, నీటి ప్రవాహం నీటి నిల్వ గురించి వివరాలు సేకరిస్తూ దిగువకు నీరు వదిలే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించినట్లు తెలిపారు. సోమశిల జలాశయం పెన్నానది పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తంగా ఉండాలంటూ రెవెన్యూ బృందాలతో ఆయా గ్రామాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారని తెలిపారు. డివిజన్ పరిధిలోని వర్ష పరిస్థితిని కలెక్టర్ ఆనంద్‌కు తెలియజేస్తున్నామని, వారి సూచనలతో అందరూ అధికారులను అప్రమత్తం చేస్తున్నట్లు ఆర్‌డిఒ తెలియజేశారు.

దర్గాలో మెరుగైన వసతులు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట



ఎఎస్‌పేటలో వెలసి ఉన్న ఖాజా నాయబ్ రసూల్, దొరసానమ్మ దర్గాలకు విచ్చేస్తున్న భక్తులకు వర్షాల నేపథ్యంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన వసతులు కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా దర్గా ఇఒ షేక్.మహమ్మద్ హుస్సేన్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ మహిళలకు పురుషులకు వేర్వేరుగా ఏర్పాటు చేసి ఉన్న మసీదులలో వసతి సౌకర్యం కల్పించి ఉన్నామని, సత్రంలో కూడా భక్తులకు వర్షంలో ఇబ్బంది పడకుండా వసతులు కల్పించి ఉన్నామన్నారు. ఎలాంటి భారీ తుపాను వచ్చినా భక్తులకు ఇబ్బంది లేకుండా భక్తులు దర్గాను సందర్శించి మొక్కులు తీర్చుకునే విధంగా చూస్తామని, స్థానిక పోలీసు స్టేషన్ వారి ఆహారం నిరంతరం కొనసాగుతూ ఉంటుందని తెలియజేశారు.



డి.సురేష్, సిహెచ్.వెంకయ్య, జె.మురళీకృష్ణ

తపాలా సంఘంలో ముగ్గురికి చోటు

ప్రజాశక్తి - నెల్లూరు : తపాలా ఉద్యోగుల సంక్షేమం కోసం కష్టపడి పనిచేస్తున్న ముగ్గురు ఉద్యోగులకు రాష్ట్ర స్థాయి పదవులు దక్కాయి. ఇటీవల ఏలూరులో ఎఫ్ఎన్‌పిఒ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు నిర్వహించారు. జిల్లా నుంచి ముగ్గురు నేతలకు రాష్ట్ర కార్యవర్గంలో చోటు సాధించారు. నెల్లూరు డివిజన్‌లో ఆ సంఘాన్ని బలోపేతం చేసే బాధ్యతల్లో భాగంగా పదవులు రావడం పట్ల ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు. బుచ్చిరెడ్డిపాళెం ఎస్‌పిఎంగా పనిచేస్తున్న డి.సురేష్‌ను అసిస్టెంట్ సర్కిల్ సెక్రటరీగా, నెల్లూరు వెస్ట్ సబ్ డివిజన్ నుంచి సిహెచ్ వెంకయ్యను అసిస్టెంట్ సర్కిల్ సెక్రటరీ, (ఎపి సర్కిల్ ఎన్‌యుపిఇ పోస్టుమాన్ అండ్ ఎంటిఎస్)కు ఎన్నికయ్యారు. జె.మురళీకృష్ణను రాష్ట్ర ఆర్గనైజింగ్ సర్కిల్ సెక్రటరీగా ఎన్నుకున్నారు. జిల్లాకు చెందిన ముగ్గురు నాయకులకు రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు రావడం పట్ల ఆ సంఘం నాయకులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఆశాఖ కార్యాలయం వద్ద బ్యానర్లు ఏర్పాట్లు చేసి, అభినందనలు తెలిపారు.

పిల్లల విషయంలో ప్రత్యేకశ్రద్ధ చూపాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

పాఠశాలలో చదువుతున్న పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని సాంఘిక సంక్షేమ శాఖ, సచివాలయ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. బోగోలు మండలం కప్పలరాళ్లతిప్ప గ్రామంలో ఉన్న గురుకుల పాఠశాలను మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 190 పాఠశాలలు ఉంటే వాటిలో 160 జూనియర్ కాలేజీలుగా ప్రభుత్వ మార్చిందని, ఇంకా కొన్ని పాఠశాలలో



విద్యార్థినులతో మాట్లాడుతున్న మంత్రి వీరాంజనేయస్వామి

మార్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. పిల్లల విషయంలో ఆధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ వహించకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించామన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు పాఠశాల ముందు ఉన్న గుంటలో నీళ్ల నిలబడి విద్యార్థులకు ఇబ్బందిగా ఉన్నాయని, విషయమై మంత్రికి తెలపడంతో ఆయన వెంటనే స్పందించిన మరమ్మతులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్‌కు ఆదేశించారు. పాఠశాల శానిటరీ విషయంలో మంత్రి ఆసనం వ్యక్తం చేశారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఎల్.సుధీర్‌బాబు, వెంకటేశ్వర్ రెడ్డి, ఏ స్కేలు, క్రాంతి, మనోహర్, విద్యా కమిటీ చైర్మన్ ప్రభాకర్, కావలి రూరల్ సిఐ పాపారావు, బిట్రగుంట ఎస్ఐ బొజ్జ కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్యాపకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులున్నారు.

వికలాంగులకు న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-కావలి : ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం సీనియర్ సివిల్ జడ్జి ఎం.శోభ సూచనల మేరకు జిల్లా వికలాంగుల కాలనీలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వికలాంగులకు ప్రత్యేక హక్కులు ఉన్నాయని, అలాగే ఎవరైనా వికలాంగులను దూషించిన, కించపరిచే పరిణామాలు చేసిన, వికలాంగుల హక్కు చట్టం ప్రకారం శిక్షలు ఉంటాయని తెలిపారు. లీగల్ ఎయిడ్ మెంబర్, న్యాయవాది ఇసకల సాయిప్రసాద్, లోక్ అదాలత్ మెంబర్ ఎం.మాలకొండా రెడ్డి, వికలాంగుల నాయకులు మండవ వెంకట్రావు, రాజ తదితరులున్నారు.



ఫిర్యాదుపై అధికారుల విచారణ

ప్రజాశక్తి-ఉదయగిరి

జిల్లా కలెక్టర్ ఆనంద్ సూచనల మేరకు ప్రజా విజ్ఞప్తుల దినంలో ఆర్.శ్రీనివాసులు ఇచ్చిన ఫిర్యాదుపై ప్రాథమిక విచారణను చేపట్టేందుకు కావలి హౌసింగ్ ఇఇ ఎస్.మాధవరావు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా మంగళవారం తహశీల్దార్ ఎం.సుభద్ర ను కలిసి పూర్తిస్థాయిలో లబ్ధిదారిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. 2018 నుండి ఈ సమస్య పరిష్కారం కాలేదని వీటి తాలూకా పూర్తిస్థాయిలో రెవెన్యూ కార్యాలయ రికార్డులను పరిశీలించి సమాచారం ఇవ్వాలని కోరి వీటిపై పూర్తిస్థాయిలో సమగ్రంగా విచారణ చేపట్టి నివేదికను తయారుచేసి జిల్లా ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ డిఇ పీరా, వర్క్ ఇన్‌స్పెక్టర్ హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు రెడ్‌క్రాస్ సత్కారం

ప్రజాశక్తి-కావలి

ఇటీవల గుంటూరులో జరిగిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర సమావేశంలో మూడు విభాగాల్లో అవార్డులు సాధించిన కావలి ఐఎంఎ ప్రతినిధులను మంగళవారం రెడ్‌క్రాస్ భవనంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రెడ్‌క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ కావలి ఐఎంఎ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ శాఖ, ఉత్తమ కార్యదర్శి, ఉత్తమ సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహించిన శాఖ విభాగాలలో అవార్డులు సాధించిందన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో 24 గంటల్లో 1274 యూనిట్ల రక్తం సేకరించడంతోపాటు, అనాథ పిల్లల చదువులకు సహకరించడం, ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ తదితర కార్యక్రమాల వల్ల ఈ అవార్డులు సాధించబడడం, జాతీయస్థాయి అవార్డుకు ఎంపికవుతామని తెలిపారు. కార్యక్రమంలో ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ కె.సుబ్బారావు, కార్యదర్శి డాక్టర్ వి.గోపి, కోశాధికారి డాక్టర్ పి.శివప్రసాద్, డాక్టర్ సతీష్, డాక్టర్ ఉషారాణి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు సుబ్బారావు, గోపి, శివప్రసాద్ లు మాట్లాడుతూ ఈ అవార్డులను కావలి ప్రజలకు, తమకు ఎల్లప్పుడూ సహకరించే రెడ్‌క్రాస్, రోటరీ క్లబ్, జన విజ్ఞాన వేదిక తదితర సంస్థలకు అంకితమిస్తున్నామన్నారు. డాక్టర్ సతీష్ దంపతులు మాట్లాడుతూ కావలిలో రక్తకేంద్రం లేనప్పుడు తమ వద్దకు వచ్చిన గర్భిణులను, రోగులను కాపాడడానికి అనేక ఇబ్బందులకు గురయ్యేవాళ్ళమని, కావలిలో రెడ్‌క్రాస్ రక్తకేంద్రం ఏర్పాటు తరువాత రక్తం పుష్కలంగా లభ్యమవుతుందన్నారు. కావలి లాంటి చిన్న పట్టణంలో తలసేమియా ఆసుపత్రి ఏర్పాటుకు రెడ్‌క్రాస్ పూనుకోవడంతో తమవంతు సహకారం అందించామన్నారు. కార్యక్రమానికి ముందుగా రెడ్‌క్రాస్ తలసేమియా డే కేర్



అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న దృశ్యం

సెంటర్లో రక్తమార్పిడి చేయించుకుంటున్న చిన్నారులకు సన్మాన గ్రహీతలు చేతుల మీదుగా మందులు, పౌష్టికఆహారం అందజేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, కోశాధికారి కలికి శ్రీహరి రెడ్డి, తలసేమియా డే కేర్ సెంటర్ కన్వీనర్ కె.హరినారప రెడ్డి, ప్రధానదాత రమేష్ రెడ్డి, సబ్ కమిటీ సభ్యులు కల్లయ్య, నందన వనంసీతాలక్ష్మీ, జమున, పసుపులేటి సాయికుమార్, షణ్ముఖ్, వైష్ణవి, రోటరీక్లబ్ అధ్యక్షురాలు ఎస్.స్వర్ణలత, రొటేరియన్లు డాక్టర్ కె.మాధవరెడ్డి, నల్లూరు రవికుమార్, గోపిక్రిష్ణ, రెడ్‌క్రాస్ సిబ్బంది బి.ఎస్.ప్రసాద్, ఐ.రాజశేఖర్, పద్మావతి, శేషమ్మ, వల్లూరమ్మ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

6 నుంచి రెవెన్యూ సదస్సులు

ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని భూ సమస్యలపై 6వ తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ ఎం.సుభద్ర తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు భూ ఆక్రమణలు, రీ సర్వేకు సంబంధించిన సమస్యలు, సర్వే నెంబర్లు మార్పు, విస్తీర్ణంలో తేడాలు, సరిహద్దు సమస్యలు పలు రెవెన్యూ సమస్యలపై ఈ సదస్సులు జరుగుతాయని ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 6వ తేదీ శుక్రవారం శకునాలపల్లి



సచివాలయం లో ఉదయం 10 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటలకు ముగుస్తాయ న్నారు. 10వ తేదీ గన్నేపల్లి, 11వ గండిపాలెం, 12న ఎస్‌వి చింతల, 13న అప్పసముద్రం, 17న జి చెరువుపల్లి, 18న ఉదయగిరి, కొండాయపాలెం, 19న కురపల్లి, 20వ తేదీ పుల్లాయపల్లి, 24న కోటాయపల్లి, 26 పప్పుల వారి పల్లి, 27న ఆర్లపడియ, 31న కృష్ణంపల్లి, జనవరి 2వ తేదీ చౌడేపల్లి, 3 తేదీ తిరుమలాపురం, 7వ తేదీ గుడినెరవ, 8వ తేదీ బండగాని పల్లిలలో గ్రామసభలు ముగుస్తాయని ఆమె తెలియజేశారు.

బొటికర్లపాడులో సీడ్‌బాల్స్ కార్యక్రమం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మండలంలోని బోటికర్లపాడు గ్రామంలో మంగళవారం ఎస్ఎన్ఐఆర్‌డి సంస్థ ఎఫ్ఇఎస్ ఆధ్వర్యంలో ఉమ్మడి వనరుల అభివృద్ధిలో భాగంగా సర్వే నెంబర్ 23లో వంక పోరంబోకు 40 ఎకరాల భూమిలో సీట్ బాల్స్ వేసే కార్యక్రమం యువిఎఎస్ కమిటీ గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. 8వేలు సీడ్ బాల్స్ చల్లారు. కార్యక్రమంలో ఎస్ఎన్ఐఆర్‌డి సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ బి.నాగార్జున, కమ్యూనిటీ ఆర్గనైజర్ కేశవ నారాయణ, రాజేంద్రప్రసాద్, ఆదినారాయణ, శ్యామల, సుబ్బరాజు, అంథోని, తదితరులు పాల్గొన్నారు.

ట్రై సైకిళ్లు అందజేత

ప్రజాశక్తి-నెల్లూరు డెస్క్

కోవూరు నియోజకవర్గంలోని 107 మంది నడవలేని దివ్యాంగులకు ఆమె ఎలక్ట్రికల్ ట్రై సైకిల్స్ పంపిణీ చేశారు. బుచ్చిరెడ్డిపాళెం, కొడవలూరు, విడవలూరు, ఇందుకూరు పేట మండలాల్లో నిర్వహించిన కార్యక్రమాలలో ఎంఎల్ఎ ప్రశాంతి రెడ్డి పాల్గొని వికలాంగులకు ట్రై సైకిళ్ళు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విపిఆర్ ఫౌండేషన్ అనేది రాజకీయాలకు అతీతమైన సేవాసంస్థ అన్నారు. విడవలూరు కార్యక్రమంలో చెముకల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

కోవూరు మండలంలోని లేగుంటపాడు గ్రామంలోని పద్మజ ఆడిటోరియంలో మంగళవారం 17 మంది వికలాంగులకు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా ట్రైసైకిళ్లను పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో లేగుంట పాడు సర్పంచ్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, తహశీల్దార్ నిర్మలానంద బాబా, ఎంపిడిఒ శ్రీహరి, ట్రాన్స్‌కో డిఇ మధుసూదన్‌రెడ్డి, ఎఇ రమేష్‌బాబు, ఎంఇఒ దహేమ్, ఎఇలు చైతన్య, తదితరులు ఉన్నారు.

ఇందుకూరుపేట కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర చౌదరి, నెల్లూరు పార్లమెంటరీ కార్య



కోవూరులో ట్రై సైకిళ్లను అందజేస్తున్న ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

నిర్వహక కార్యదర్శి చెంచు కిషోర్ బాబు, జనసేన గుడి హరికుమార్ రెడ్డి, కూకటి వెంకటేశ్వర్లు రెడ్డి పాల్గొన్నారు.

బుచ్చిరెడ్డిపాలెం కార్యక్రమంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎస్‌పి కృష్ణకాంత్, మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా, బుచ్చి అర్బన్, రూరల్ అధ్యక్షులు ఎంవి శేషయ్య, బత్తల హరికృష్ణ, ఎంపిడిఒ శ్రీహరి, సురా శ్రీనివాసులు రెడ్డి, ఎర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొడవలూరు : కార్యక్రమంలో టిడిపి ఇన్‌ఛార్జి ముంగమూరు శ్రీహరి రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు కోటంరెడ్డి అమరేందర్ రెడ్డి, మండల టిడిపి నాయకులు, జీవీయన్ .శేఖర్ రెడ్డి, గరికపాటి రాజేంద్ర, వెంకటరమణారెడ్డి, జొన్న. శివకుమార్, సతీష్ రెడ్డి,కరకట మల్లీ, వెంకీ, నక్క.రమణయ్య, తూర.ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



రోడ్డును బాగు చేయరూ..

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల పరిధిలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పోయే దారిని బాగు చేయాలని, ఏదైనా అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు ఆత్మకూరుకు 108లో ఆ దారిని వెళ్లాలంటే చాలా ఇబ్బందికరంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. పేషెంట్లను తొందరగా ఆత్మకూరుకు తీసుకువెళ్లాలంటే హాస్పిటల్ నుంచి పి.సుబ్బారెడ్డి రైస్‌మిల్లు దారి చాలా అధ్వానంగా మారి గుంతలమయమైందని తెలియజేశారు. నీరు చేరి వెహికల్ వెళ్లాలంటే జారుతూ ఉందని, ఇతర గ్రామాలకు చెందిన వారు రాత్రి సమయంలో రావాలంటే చాలా ఇబ్బందిగా ఉందని పత్రిక ముఖంగా తెలియజేశారు. కావున ఈ విషయాన్ని ఉన్నతాధికారులు, నాయకులు గుర్తించి ఆ రోడ్డును బాగు చేయవలసిందిగా 108 సిబ్బంది, ప్రజలు కోరుతున్నారు.